



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 259 | మే 17 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335


# ప్రశ్నిస్తే బూతులా?

## ఉపాధి కూలీల సమస్యలు అడిగితే విలేఖరులపై బెదిరింపులు!

- అధికార పార్టీ అండ చూసుకుని వీరంగం సృష్టించిన తాడెం సర్పంచ్ జలంధర్ రెడ్డి
- ఎంపీడీవో కార్యాలయంలోనే విలేఖరులపై అసభ్య పదజాలంతో దూషణలు
- కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అహంకారపూరిత ప్రవర్తన
- సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్




**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:మే16**

జిల్లాలో ప్రజాప్రతినిధుల అహంకారం, అధికార మదం పరాకాష్టకు చేరింది. ప్రజల సమస్యలను, వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న పత్రికా విలేఖరులపై ఓ సర్పంచ్ బూతు పురాణంతో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, మోపాల్ మండలం తాడెం గ్రామ పంచాయతీ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జలంధర్ రెడ్డి అగ్రవర్ణ అహంకారంతో, రాజకీయ పలుకుబడితో జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన ఘటన నిజామాబాద్ జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

కలెక్టర్ ఆదేశాలు కాగితాలకే పరిమితం!

ప్రస్తుతం ఎండలు 45 డిగ్రీల మార్కును తాకుతుండటంతో ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో కూలీలకు త్రాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే తాడెం గ్రామ పంచాయతీలో కూలీలకు కనీస వసతులు కరువయ్యాయి. ఈ వాస్తవాలను 'మన దునియా' పత్రిక ద్వారా ప్రజలకు, అధికారులకు తెలియజేసేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పత్రికా ప్రతినిధులు మోపాల్ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు.

ఎంపీడీవో ఆఫీస్‌లోనే హైడ్రామా -- ఫోన్‌లో బెదిరింపులు

ఉపాధి కూలీల సమస్యలను అక్కడే ఉన్న తాడెం గ్రామ పంచాయతీ సెక్రటరీ మృతుజ దృష్టికి విలేఖరులు తీసుకెళ్లగా.. "మా సర్పంచ్‌కు చెప్తాను" అంటూ ఆమె సమాధానమిచ్చారు. ఆ తర్వాత ఐదు నిమిషాల వ్యవధిలోనే సర్పంచ్ జలంధర్ రెడ్డి సదరు సెక్రటరీకి ఫోన్ చేశారు. ఆఫీసులోనే ఉన్న ఇద్దరు పత్రికా మిత్రులకు ఫోన్ ఇవ్వాలని సర్పంచ్ ఆదేశించడంతో, సెక్రటరీ 'మన దునియా' ప్రతినిధికి ఫోన్ అందించారు.ఫోన్ చేతికి రాగానే సర్పంచ్ జలంధర్ రెడ్డి సంస్కారహీనంగా, ఇష్టం వచ్చినట్లు అసభ్య పదజాలంతో బూతు పురాణం అందుకున్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, పత్రికా ప్రతినిధులను ఫోన్లోనే తీవ్రంగా బెదిరించారు. ఈ దారుణాన్ని అక్కడే ఉన్న మరో రిపోర్టర్ తన మొబైల్‌లో పూర్తిగా రికార్డ్ చేయడాన్ని గమనించిన సెక్రటరీ.. ఒక్కసారిగా విలేఖరి చేతిలో నుంచి ఫోన్‌ను లాక్కునే ప్రయత్నం చేశారు.

## సంజయ్.. తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలి

### ఆయనకుసహాయం చేయాలనుకుంటే పోక్సో కేసు పెట్టం కదా!

### నైతికంగా సంజయ్ తీరు తప్పు.. ధైర్యంగా ఎదుర్కోవాలి: సీఎం రేవంత్

**మన దునియా,హైదరాబాద్:మే 16**



కుమారుడి విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు నైతికంగా తప్పు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన తన కుమారుడిని స్వయంగా తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాలని సూచించారు. కుమారుడి తప్పిదం వల్ల సంజయ్‌కు తలవంపులు వచ్చాయన్నారు. సంజయ్ ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కోవాలి తప్ప.. పారిపోకూడదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలపై జరుగుతున్ననేరాలను నియంత్రించామని సీఎం చెప్పారు. ఈ నెల 8 రాత్రి మైనర్ బాలిక తల్లి పేట్ బషీరాబాద్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారని, 9న విచారణ ప్రారంభించి సెక్షన్లు మార్చి కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రధాని మోదీ పర్యటనకు భద్రత కోసం (మిగతా 2వ పేజీలో..)

## పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరత్?

**మన దునియా,హైదరాబాద్:మే 16**




17 ఏళ్ల బాలికను లైంగికంగా వేధించిన ఫోక్సో కేసులో ఆరోప ణలు ఎదుర్కొంటున్న బండి సంజయ్, కుమారుడు బండి భగీరత్, శనివారం సాయంత్రం పోలీసుల ఎదుట లొంగిపోయా డు. కుటుంబ సభ్యు లతో పాటు.. ఆయన న్యాయవాదుల సమ క్షంలో లొంగిపోయి నట్లు తెలుస్తుంది, ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడం చట్టపరమైన రక్షణ లభించకపోవడంతో

## మొత్తం మహిళా లోకాన్నే అవమానిస్తున్నారు: కవిత

### అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న కవిత

### సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్

### ఉద్యమకారులను గుర్తించే కమిటీలో మహిళకు స్థానం లేకపోవడంపై విమర్శ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల వేదికగానే తెలంగాణ ఉద్యమకారులకు (మిగతా 2వ పేజీలో..)




## లంచ్ బాక్స్‌తో సచివాలయానికి.. సాధారణ ఉద్యోగిలా సీఎం విజయ్ సరికొత్త పంథా!

### సమయపాలనతో ఆకట్టుకుంటున్న సీఎం

**మన దునియా,తమిళనాడు:మే 16**

తమిళనాడు రాజకీయాల్లో చారిత్రక విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## లంచ్ బాక్స్‌తో సచివాలయానికి.. సాధారణ ఉద్యోగిలా సీఎం విజయ్ సరికొత్త పంథా!

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్‌కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు..

## సంజయ్.. తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలి

(మొదటి పేజీ తరువాయి)



10 వేల మంది పోలీసులు పనిచేశారని, పర్యటన ముగిసిన తరువాత 11వ తేదీన సెక్షన్లు సవరించి వెంటనే నోటీసులు జారీ చేశారని తెలిపారు. సంజయ్ కుమారుడి ఫిర్యాదు, అమ్మాయి తల్లి ఫిర్యాదును బేరీజు వేసుకుని.. అమ్మాయి స్టేట్‌మెంట్‌ను తీసుకొని పోలీసులు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం తొందరపడి ఉంటే.. వెయ్యి మంది పోలీసులతో ఇంటిమీద పడ్డారంటూ అంతా విమర్శించే వారని అన్నారు. మైనర్ బాలిక కేసులో ఎటా పడితే అలా చేయడానికి వీల్లేదన్నారు. 'బండికి సహాయం చేయాలంటే పోక్సో కేసు పెట్టం కదా! పోక్సో కేసు పెట్టామంటేనే మా కమిట్మెంట్ ఏంటో తెలుస్తుంది కదా!' అని సీఎం వ్యాఖ్యానించారు. బండి సంజయ్, బీఆర్ఎస్ మధ్య ఎక్కడ చెడిందో తనకు తెలియదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకించడం వల్లనే సంజయ్‌పై కేటీఆర్ కోపంతో ఉన్నట్లున్నారని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు పోలీసు ఆఫీసర్ కాదని గుర్తుంచుకోవాలన్నారు. పోక్సో కేసు పెడితే బెదిరించినట్లా? లేక బాధితురాలి పక్షాన ఉన్నట్లా? అని ప్రశ్నించారు. డిసెంబరుకు ముందు జరిగిన ఘటనపై ఫిర్యాదు వచ్చిందని, 4 నెలలు వెనక్కి వెళ్లి అప్పటి ఘటనలను విచారించాలంటే సమయం పడుతుందని చెప్పారు. నోటీసులపై స్పందించకపోతే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తనను జైల్లో పెట్టిన కేసీఆర్ కుటుంబం పట్ల తాను కఠినంగా వ్యవహరించలేదని తెలిపారు. తాను సత్రం నడపడం లేదని, ప్రభుత్వాన్ని నడుపుతున్నానని వ్యాఖ్యానించారు. సినిమా వాళ్లు, రాజకీయ నాయకులు.. ఎవరైనా తనకు మినహాయింపులు లేవని స్పష్టం చేశారు..

## పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరత్?

(మొదటి పేజీ తరువాయి)



ఆయన పోలీసులకు లొంగిపోక తప్పని పరిస్థితి ఏర్పడింది, మరోవైపు ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న తెలంగాణ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఆయన విదేశాలకు వెళ్లకుండా ఉండేందు కు ఈరోజు సాయంత్ర మే,లుకౌట్ సైతం పోలీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఉచ్చు బిగుస్తుండడం తో అది గమనించిన భగీరజ్ ఆయన న్యా యవాదుల సలహా మేరకు పోలీసుల ఎదుట లొంగిపోయి నట్లు సమాచారం.

## మొత్తం మహిళా లోకాన్నే అవమానిస్తున్నారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

250 గజాల ఇంటి స్థలం, అలాగే అమరవీరుల కుటుంబాలకు సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం వేసిన ప్రత్యేక కమిటీలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఉద్యమంలో క్రియాశీలంగా పోరాడిన సమస్త మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు.కేవలం కమిటీలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనని, ఒకవేళ జూన్ 2 లోపు ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టకపోతే ఉద్యమకారుల సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారిని గౌరవించేందుకు సూచనలు చేసేలా రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే జీఓ నంబర్ – 679 ద్వారా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కె.కేశవరావు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉన్నారు.




# ప్రశ్నిస్తే బూతులా?: ఉపాధి కూలీల సమస్యలు అడిగితే విలేఖరులపై బెదిరింపులు!

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ తీరుపై అనుమానాలు.. అధికారుల విచారణ

ప్రభుత్వ ఉద్యోగి అయిన సెక్రటరీ.. ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సింది పోయి, ప్రతీ చిన్న విషయానికి ప్రజాప్రతినిధులకు ఫోన్ చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జర్నలిస్టులపై సర్పంచ్ బూతులతో విరుచుకుపడుతుంటే ఆపాల్సింది పోయి, రికార్డింగ్ అవుతున్న ఫోన్‌ను లాక్కోవడం ఆమె నిర్లక్ష్యానికి, సర్పంచ్‌కు కొమ్ముకాస్తున్న తీరుకు నిదర్శనం.ఈ ఘటనపై బాధితులు వెంటనే మండల పంచాయతీ అధికారి ఎంపీ ఓ కిరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సెక్రటరీని పిలిపించి వివరాలు కనుక్కోగా.. సర్పంచ్ ఇలా తిడతాడని తాను అనుకోలేదంటూ బుకాయించే ప్రయత్నం చేశారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ముందే ఈ హైడ్రామా జరగడంతో అక్కడి వారంతా ముక్కున వేలేసుకున్నారు.

**కలెక్టర్ గారు.. చర్యలు తీసుకోండి!**

ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇష్టారాజ్యంగా దూషణలకు దిగిన తాడెం సర్పంచ్ జలంధర్ రెడ్డిపై, విధి నిర్వహణ మరిచి సర్పంచ్‌కు ఏజెంట్‌లా వ్యవహరించిన పంచాయతీ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్య ప్రశ్నించే గొంతు గల పై బెదిరింపు లకు ఫోన్లో అసభ్య పదజాలంతో వ్యవహరించిన వారిపై కఠినంగా ఇటు జర్నలిస్టు సంఘాలు స్థానిక ప్రజా ప్రతినిధులు శిక్షించాలని కోరుతున్నారు.

# తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత 'ఎస్ఐఆర్'.. జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ


**జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ**

**ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు**

**జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల**

**జులై 31–ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ**

**అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా**



తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్నాలెడ్జ్‌మెంట్ కింద ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం జశీవతీం.వఙఱ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు.ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు.

# విచారణలో బండి భగీరథ్ తన నేరాన్ని అంగీకరించాడు: సైబరాబాద్ సీపీ


**బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు**

**బాలికపై లైంగికదాడి ఆరోపణలతో పోక్సో చట్టం కింద కేసు**

**విచారణలో నేరం అంగీకరించాడని వెల్లడించిన పోలీసులు**

**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ విచారణలో తన నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు. బాధితురాలైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం, ఇతర సాక్షులను విచారించిన తర్వాత, ఈ కేసుకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 64 (2) (ఎ) తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5 (1), 6లను జోడించినట్లు వివరించారు.కేసు దర్యాప్తును పర్యవేక్షించేందుకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను నియమించారు. నిందితుడిని పట్టుకోవడం కోసం కరీంనగర్, ఢిల్లీతో పాటు అతడు తరచూ వెళ్లే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. అంతేకాకుండా, దర్యాప్తు అధికారి (ఎల్ఓసీ) లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) కూడా జారీ చేశారు.ఈ క్రమంలో, మంచాలలోని టెక్ పార్క్ సమీపంలో నిందితుడు ఉన్నాడన్న కచ్చితమైన సమాచారంతో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. మే 16న రాత్రి 8:15 గంటల సమయంలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) భగీరథ్‌ను అదుపులోకి తీసుకుని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించింది. అక్కడ 'పంచ సాక్షుల' సమక్షంలో విచారించగా భగీరథ్ నేరం చేసినట్లు అంగీకరించాడని కమిషనర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం అతడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కోర్టు అతడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# బ్యాంక్ మేనేజర్ లీలలు.. పనిచేస్తున్న చోటే గుట్టుగా కోట్ల స్కాం..! ఫేక్ గోల్డ్‌తో ఏకంగా రూ.1.80 కోట్ల మోసం




**మన దునియా,మెదక్:మే16**

ఆన్‌లైన్ బెట్టింగుల వ్యసనం ఓ బాధ్యతాయుతమైన బ్యాంక్ మేనేజర్‌ను ఘరానా మోసగాడిగా మార్చిన ఘటన మెదక్ పట్టణంలో వెలుగుచూసింది. నమ్మి బాధ్యతలు అప్పగించిన బ్యాంకుకే కన్నం వేసిన మేనేజర్, భార్య, స్నేహితుల ఐడీ కార్డులతో నకిలీ ఖాతాలు తెరిచి, ఫేక్ గోల్డ్‌ను అసలు బంగారంగా చూపించి కోట్ల రూపాయల గోల్డ్ లోన్లు మంజూరు చేసుకున్న ఘటన సంచలనంగా మారింది.మెదక్ పట్టణంలోని ఆదర్శ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న యాదం అనిల్ ఆన్‌లైన్ బెట్టింగులకు బానిసైనట్లు దర్యాప్తులో తేలింది. ఆ వ్యసనం తీర్చుకోవడానికి డబ్బు కోసం తన భార్య స్రవంతి, స్నేహితుడు సుబ్రహ్మణ్యం సహా మరికొందరి ఆధార్, పాన్ కార్డులను సేకరించి బ్యాంకులో 16 నకిలీ ఖాతాలను ప్రారంభించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఖాతాల్లో కేవలం వన్ గ్రాము బంగారం లేదా నకిలీ బంగారాన్ని పెట్టి, వాటిని రికార్డుల్లో అసలైన బంగారు ఆభరణాలుగా నమోదు చేసి భారీ స్థాయిలో గోల్డ్ లోన్లు మంజూరు చేసినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో బ్యాంక్ గోల్డ్ లోన్ ఆడిటర్ శ్రీనివాసచారి సహకారం కూడా ఉన్నట్లు విచారణలో బయటపడింది.పోలీసుల వివరాల ప్రకారం, నకిలీ బంగారం ఆధారంగా ఏకంగా రూ.1.49 కోట్ల మేర గోల్డ్ లోన్లు తీసుకున్న అనిల్, ఆ మొత్తాన్ని సొంత అవసరాలకు వినియోగించాడు. అంతటితో ఆగకుండా, ఏటీఎం క్యాష్ డిపాజిట్ వ్యవస్థలో కూడా అక్రమాలకు పాల్పడి మరో రూ.31.35 లక్షలను దారి మళ్లించినట్లు తేలింది. మొత్తంగా దాదాపు రూ.1.80 కోట్ల మేర బ్యాంకుకు నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు.దర్యాప్తులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. యాదం అనిల్ గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని వాలేరుపాడు ప్రాంతంలో ఏపీజీవీబీ బ్యాంకులో పనిచేసే సమయంలోనూ మోసాలకు పాల్పడినట్లు సమాచారం. పోలవరం నిర్వాసితులైన గిరిజనులను మోసం చేసి రూ.11 లక్షలు కాజేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం కూడా అతని వ్యవహార శైలి మారలేదని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత మెదక్‌లో ఉద్యోగం పొంది మరింత పెద్ద స్కామ్‌కు తెరలేపినట్లు విచారణలో వెల్లడైంది.బ్యాంక్ సీఈఓ వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మెదక్ పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మేనేజర్ భార్య స్రవంతి, స్నేహితుడు సుబ్రహ్మణ్యం, ఆడిటర్ శ్రీనివాసచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు యాదం అనిల్ ప్రస్తుతం పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

బ్యాంకింగ్ వ్యవస్థలో లోపాలపై ప్రశ్నలు..

ఈ ఘటనతో బ్యాంకింగ్ రంగంలోని అంతర్గత పర్యవేక్షణ, గోల్డ్ లోన్ వెరిఫికేషన్ విధానాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా సహకార బ్యాంకుల్లో గోల్డ్ అప్రైజల్, ఆడిటింగ్ వ్యవస్థ బలోపేతం అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ బంగారాన్ని అసలైనదిగా నమోదు చేసి కోట్ల రూపాయల లోన్లు మంజూరు కావడం బ్యాంక్ అంతర్గత నియంత్రణలో తీవ్ర నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆర్థిక లావాదేవీలు, బెట్టింగ్ యాప్‌ల లింకులు, ఇతర సహచరుల ప్రమేయంపై కూడా లోతుగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# హడావుడిగా ప్రారంభోత్సవాలు..కొనుగోలులో జాప్యం!





**జన్నారం కామన్ పల్లిలో కల్లాల్లోనే వడ్లు..నెల దాటుతున్నా కదలని వరి బస్తాలు**

**వర్షం వస్తే రైతుల పరిస్థితి ఏంటి?హమాలీల సాకుతో చేతులెత్తేసిన అధికారులు!**

**దిక్కుతోచని స్థితిలో సొంతంగా జోక్కోవాల్సిన దుస్థితిలో అన్నదాతలు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;16.**

"ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం..రైతులు అధైర్యపడొద్దు" అంటూ అధికారులు,ప్రజాప్రతినిధులు కెమెరాలకు ఫోజులిచ్చి,రిబ్బన్లు కట్ చేసి రోజులు గడుస్తున్నా,క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి దారుణంగా మారింది.జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో సొసైటీ,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల తీరుపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేయడం తప్ప,ఒక్క బస్తా గింజను కూడా కొనుగోలు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**నెల దాటినా నో మోక్షం.. కల్లాల్లోనే వరి కుప్పలు!**

రైతులు వరి కోతలు కోసి,వడ్లను కల్లాల్లో పోసి దాదాపు నెల రోజులు కావస్తోంది.అయినా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా జోకిన దాఖలాలు లేవు.ఎండ తీవ్రతకు ధాన్యం ఎండిపోతుంటే,మరోవైపు ఆకాశం మేఘావృతమైన ప్రతిసారీ రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.అకాల వర్షం వస్తే చేతికచ్చిన పంట నీటిపాలు అవుతుందని,తాము నిలువునా మునిగిపోతామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా అటు సొసైటీ బాధ్యులు కానీ,ఇటు డీసీఎంఎస్ అధికారులు కానీ స్పందించకపోవడం దారుణం.

**హమాలీల కొరత ఒక సాకా? రైతులే జోక్కునే దుస్థితి!**

"హమాలీల కొరత ఉంది..అందుకే తూకాలు వేయడం లేదు" అంటూ అధికారులు చెబుతున్న సాకులు వింటే ప్రభుత్వ యంత్రాంగం ఎంత బాధ్యతారాహిత్యంగా ఉందో అర్థమవుతోంది.అసలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే ముందే హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్న కనీస జ్ఞానం అధికారులకు లేదా?అని రైతులు ప్రశ్నిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం భరించలేక,వర్షానికి పంట పాడైపోతుందనే భయంతో,ఆఖరికి రైతులు ఎవరి వడ్లు వారే జోక్కునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.

**రైతుల డిమాండ్**

"కేవలం పేపర్ల మీద,ఫొటోల కోసం ప్రారంభోత్సవాలు చేయడం కాదు..తక్షణమే తూకాలు ప్రారంభించాలి.హమాలీల సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి,కల్లాల్లో ఉన్న ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం."ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి,కామన్ పల్లి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యంపై విచారణ జరిపి,తక్షణమే ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేయాలని,అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బండి భగీరథ్ కోసం పోలీసుల ముమ్మర గాలింపు

**లుక్‌ఔట్ నోటీసులు జారీ, బండి సంజయ్ నివాసంలో సైబరాబాద్ పోలీసుల తనిఖీలు**



**మన దునియా**

ఎట్టకేలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు దిగింది. బండి భగీరథ్‌పై పోలీసులు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయగా, అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మర గాలింపు చేపట్టాయి.ఈ క్రమంలో హైదరాబాద్‌లోని బండి సంజయ్ కుమార్ నివాసంలో సైబరాబాద్ పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. మరోవైపు ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల్లో పోలీస్ బృందాలు విస్తృతంగా గాలిస్తున్నాయి. బండి భగీరథ్ ఆచూకీ కోసం మొత్తం ఐదు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగినట్లు పోలీసులు వెల్లడించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికాకపోయినా, ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది.ఈ ఘటనతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కగా, బీజేపీ,కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విద్యా వారోత్సవాల్లో అక్కపల్లిగూడెం విద్యార్థుల విజయభేరి

**కోలాటంలో ప్రథమ స్థానం -- లంబాడి నృత్యంలో ద్వితీయ స్థానం**





**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;16.**

మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన విద్యా వారోత్సవాల సందర్భంగా జరిగిన జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలలో జన్నారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అక్కపల్లిగూడెం విద్యార్థులు ప్రతిభ చాటారు. కోలాటం విభాగంలో ప్రథమ స్థానం, లంబాడి నృత్యంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు.ఈ పోటీలలో అజ్మీర కీర్తన, ముద్రకోల శివాని, దారాజుల శ్రావణి విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి బహుమతులు అందుకున్నారు. విజేతలకు జిల్లా విద్యాధికారి యాదయ్య ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.విజేత విద్యార్థులను మండల విద్యాధికారి నడిమెట్ల విజయకుమార్ అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించేందుకు కృషి చేసిన డాన్స్ మాస్టర్ వంశీ, ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, కరుణ మరియు ఏఏపీఎస్సీ చైర్మన్ రమాదేవిని ప్రత్యేకంగా అభినందించారు.

## కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణకు రూ.70 కోట్ల నిధుల కోరుతూ మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**



హుజూరాబాద్ నియోజకవర్గ రైతుల ప్రయోజనాల కోసం మరో కీలక అడుగు పడింది. ఈ రోజు హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిను కలిసినా, హుజూరాబాద్ ఎమ్ ఎల్ ఏ,కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండలం కల్వల గ్రామంలోని కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణ మరియు మరమ్మత్తుల పనులకు రూ.70 కోట్ల నిధులు మంజూరు చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణ జరిగితే శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రాజెక్ట్ మరమ్మత్తులతో రైతుల సాగు ఖర్చులు తగ్గి, పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## కాంగ్రెస్ పార్టీ పొనకల్ పట్టణ అధ్యక్షులుగా మంద రాజేష్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;16.**



మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ గాంధీనగర్‌కు చెందిన మంద రాజేష్‌ను కాంగ్రెస్ పార్టీ పోనకల్ పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందిన ఆయన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మంద రాజేష్ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలలో చురుకుగా పనిచేస్తూ వచ్చారు. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సేవలందించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు.తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి మంద రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తీగరాజుపల్లిలో 'మై చాయిసెస్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో గ్రాస్‌రూట్ స్టేక్‌హోల్డర్స్ శిక్షణా కార్యక్రమం

**మన దునియా, సంగెం.మే 16**




తీగరాజుపల్లి:గ్రామాల్లో మానవ అక్రమ రవాణా, గృహ హింస లేని సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించడమే లక్ష్యంగా తీగరాజుపల్లి గ్రామంలో 'మై చాయిసెస్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 'గ్రాస్‌రూట్ స్టేక్‌హోల్డర్స్' (Grassroot Stakeholders) శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మై చాయిసెస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో మానవ అక్రమ రవాణా (Human Trafficking) మరియు గృహ హింస (Domestic Violence) వంటి సామాజిక రుగ్మతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వీటి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మై చాయిసెస్ ఫీల్డ్ ట్రైనర్ జన్ను మహంతి గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో వ్యక్తిగత భద్రత (Personal Safety) మరియు లింగ సమానత్వం (Gender Equality) అనేవి చాలా కీలకమని, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, రక్షణ కల్పించినప్పుడే అది సాధ్యమవుతుందని వివరించారు.గ్రామ సర్పంచ్ గోపాల్ గారు మాట్లాడుతూ.. తమ తీగరాజుపల్లి గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన, సురక్షితమైన గ్రామంగా (Safe Village) తీర్చిదిద్దడానికి మై చాయిసెస్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని సురక్షిత ప్రాంతంగా మార్చడానికి తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు మై చాయిసెస్ ఫౌండేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకున్న భద్రాది కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా కందుల రామ్ కిషోర్

**మన దునియా, వాజేడు ,మే 16**



భారతీయ జనతా పార్టీ లో గత 12 సంవత్సరాల కాలం నుండి పార్టీకి సేవ చేస్తూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి సేవ చేస్తూఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ఎంతోమంది కార్యకర్తలను పార్టీలోకి చేర్పిస్తూ పార్టీలో మంచి పేరు పొందినారు ఇద్దరు సర్పంచులు ఒక సొసైటీ డైరెక్టర్ గెలిపించిన ఘనత ఆయనకు ఉన్నది పార్టీని డెవలప్మెంట్ చేసిన కందుల రామ్ కిషోర్ నూతనంగా భద్రాది కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి మండల కమిటీ ఆయనకు ఘనంగా శు భాకాంక్షలు తెలిపింది

## విద్యుదాఘాతంతో ఏడు మేకల మృతి

**మన దునియా దేవరుప్పుల,చిన్న మాడూర్:మే16**

జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం చిన్న మాడూర్ లో భాషిపాక ఎల్లయ్య తండ్రి బిక్షపతి ఇంటి పెరటి వైపు ఉన్న మేకల శాలపై విద్యుత్ వైర్లు తెగి పడిపోవడం తో ఏడు మేకలు, మృతిచెందాయి. ఈ ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. తెగిపడిన విద్యుత్ వైర్లు మేకల షెడ్‌కు సంబంధించిన ఇనుప ఫెన్సింగ్‌కు తాకడంతో భాషిపాక ఎల్లయ్య తండ్రి బిక్షపతి కి చెందిన ఏడు మేకలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో రోజువారీ జీవనం కోసం ఈ మేకలనే నమ్ముకున్న భాషిపాక ఎల్లయ్య కు ఈ ప్రమాదం వల్ల తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. కుటుంబానికి ఆధారం లేకుండా పోవడంతో బాధితుడు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు ఈ దుర్ఘటనపై స్పందించిన సర్పంచ్, మైదం జోగేశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కరెంట్ షాక్ తో ఏడు మేకలు మృతి చెందిన ఘటన భాషిపాక ఎల్లయ్య కుటుంబానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. జీవనాధారాన్ని కోల్పోయి రోడ్డున పడిన ఆ బాధితుడిని ప్రభుత్వం మరియు అధికారులు తక్షణమే ఆదుకోవాలని సర్పంచ్ మైదం జోగేశ్వర్ విజ్ఞప్తి చేశారు..



## ఖానాపూర్ నియోజకవర్గంలో కేజీబీవి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





### విద్య అబివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;16.**

ఖానాపూర్ నియోజకవర్గంలో పెంబి,దస్తూరాబాద్,ఖానాపూర్ మండలాల్లో కేజీబీవి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు, త్వరతిగతిన నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమల ఏర్పాటు చెయ్యాలని పాఠశాల సిబ్బందికి, గుత్తేదారుకు సూచించారు.నాణ్యతతో త్వరతిగతిన పనులు పూర్తి చేయాలన్నారు. దస్తూరాబాద్ లో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే ని సన్మానించి అదనపు గదులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోగలం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ,అధికారులు స్థానిక సర్పంచ్,వార్డ్ సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్ లు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ క్రాఫ్ట్ మరియు సాంస్కృతిక దినోత్సవంసందర్భంగా






**మన దునియా, వాజేడు, మే 16**

ఈరోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆర్ట్ క్రాఫ్ట్ మరియు సంస్కృతిక దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వాజేడు లో సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీడీవో శ్రీకాంత్ ఎంఈఓ తేజవాత్ వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సాంస్కృతిక కార్యక్రమంలో వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మహేశ్వరి అనే విద్యార్థినికి నోటుబుక్కు మరియు పెన్నును బహుమతిగా స్థానిక ఎంపీడీవో గారు ఎంఈఓ గారి చేతుల మీద బహుమతిని అందజేయడం జరిగింది

## పురాతన శిల్పాలకు కాపలాగా 3 శ్వేత నాగులు.. వాటిని తొలగించిన కాసేపటికే ఊహించని సీన్.

**మన దునియా,ములుగు జిల్లా:మే 16**

ములుగు జిల్లాలోని జాతీయ సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పరిధిలో ఒక విచిత్రమైన, కలకలం రేపే ఘటన వెలుగుచూసింది. యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణ పనుల వేళ కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయ శిలలతో పాటు, వాటి కింద నుండి ఏకంగా మూడు శ్వేతనాగులు బుసలు కొడుతూ బయటకు రావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనతో భయాందోళనకు గురైన సిబ్బంది పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.వివరాల్లోకి వెళ్తే.. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ రూ. 24 కోట్ల వ్యయంతో, 8.4 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే, ఈ పనులు ప్రారంభమైనప్పటి నుంచీ ఈ ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి ఆలయాల ఆనవాళ్లు, చారిత్రక అవశేషాలు బయటపడుతూనే ఉన్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ, నిర్మాణ సంస్థ జేసీబీల సహాయంతో ఆ శిలలను తొలగిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తోంది.ఈ క్రమంలోనే జేసీబీతో ప్రహరీ గోడ కోసం కందకాలు తవ్వుతుండగా కొన్ని భారీ రాళ్లు అడ్డువచ్చాయి. సాధారణ రాళ్లే అనుకుని జేసీబీ ఆపరేటర్ వాటిని తొలగించేందుకు ప్రయత్నించగా.. అవి పురాతన ఆలయ నిర్మాణానికి ఉపయోగించిన రాతి శిలలని తేలింది. వాటిని కదిలించే క్రమంలో ఒక్కసారిగా మూడు శ్వేతనాగులు పడగవిప్పి బుసలు కొడుతూ బయటకు వచ్చాయి. అయితే శిలలను తొలగించే క్రమంలో జేసీబీ బకెట్ తగలడంతో ఒక శ్వేతనాగు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన రెండు పాములు భీకరంగా బుసలు కొట్టడంతో భయపడిపోయిన జేసీబీ డ్రైవర్, అక్కడి సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఇక ఈ ఘటన జరిగిన కొద్దిసేపటి తర్వాత కోలుకున్న ఆపరేటర్ తిరిగి వచ్చి జేసీబీ స్టార్ట్ చేసి పనులు ప్రారంభించడానికి ప్రయత్నించాడు. కానీ, అంతవరకు బాగానే ఉన్న జేసీబీ ఒక్కసారిగా మొరాయించడం స్టార్ట్ చేసింది. ఎంత ప్రయత్నించినా వాహనం స్టార్ట్ కాకపోవడంతో అక్కడ ఏదో దైవిక శక్తి ఉందనే ప్రచారం ఊపందుకుంది. దైవ సంకల్పం వల్లే ఇలా జరిగిందని భావించిన కాంట్రాక్టర్, సిబ్బంది ప్రహరీ గోడ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. తవ్వకాల్లో బయటపడ్డ శిలల ఆకృతిని బట్టి ఇక్కడ కాకతీయుల నాటి పురాతన ఆలయం ఉండేదని స్పష్టమవుతోంది. అంతటి ప్రాచీన శిలల కింద శ్వేతనాగులు కాపలాగా ఉండటం, జేసీబీ మొరాయించడంతో ఈ ప్రాంతంలో ఏదో రహస్యం దాగి ఉందంటూ స్థానికులు తీవ్ర భయాందోళనలు, ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక పరిశోధకులు దీనిపై స్పందించాల్సి ఉంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే । ఆదివారం । 17 । 2026



# బాధితురాలు మైనరే..




**బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో దర్యాప్తు ముమ్మరం**

**బాధితురాలికి చెందిన రెండు బర్త్ సర్టిఫికెట్లపై పేట్ బషీరాబాద్ పోలీసుల విచారణ**

**నిర్మల్‌లో జన్మించినట్టు ఒకటి.. హైదరాబాద్‌లో మరొకటి**

**రెండేళ్ల తేడాతో వేర్వేరు జిల్లాల్లో ధ్రువపత్రాలు**

**ఒకదాని ప్రకారం 17 ఏళ్ల 9 నెలలు.. ;మరొకటి 15 ఏళ్ల 9 నెలలు**

**రెండింటి ప్రకారమూ బాధితురాలు మైనర్‌గా నిర్ధారణ: డీసీపీ**

**విచారణకు వస్తానని గైర్హాజరైన బండి భగీరథ్**

**మన దునియా,హైదరాబాద్:మే 16**

హైదరాబాద్ సిటీ: బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. బాధితురాలు మైనర్‌కాదు మేజర్ అనే ఆరోపణలపై పరిశీలన జరుపుతున్నామని శు క్రవారం తెలిపారు. “ఇప్పటివరకు సేకరించిన ఆధారాల ప్రకారం.. బాధితురాలు సమర్పించిన రెండు పుట్టినరోజు ధ్రువపత్రాలపై దర్యాప్తు చేశాం. ఒకదానిలో నిర్మల్‌లో, మరొకదానిలో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జన్మించినట్టుగా ఉంది. ఒక సర్టిఫికెట్ (పుట్టిన తేదీ 2010 ఆగస్టు 12) ప్రకారం బాధితురాలి వయసు 17 ఏళ్ల 9 నెలలు. మరో సర్టిఫికెట్ (పుట్టిన తేదీ 2008 ఆగస్టు 12) ప్రకారం 15ఏళ్ల 7 నెలలుగా ఉంది. రెండింటి ప్రకారం చూసినా బాధితురాలు ఇప్పటికీ మైనర్ అని తెలుస్తోంది” అని డీసీపీ వెల్లడించారు. అయితే ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు జిల్లాల నుంచి రెండు బర్త్ సర్టిఫికెట్స్ ఎలా తీసుకున్నారు.? ఎందుకు తీసుకున్నారనేది తేలాల్సి ఉందన్నారు.

విచారణకు హాజరుకాని భగీరథ్

బండి భగీరథ్ శుక్రవారం కూడా పోలీసుల విచారణకు హాజరుకాలేదు. భగీరథ్‌ను తీసుకొని మే 13న మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరుకావాలని పేట్ బషీరాబాద్ పోలీసులు కరీంనగర్‌లోని ఆయన మేనమామ ఇంట్లో నోటీసులు అందించిన సంగతి తెలిసిందే. ఆరోజున విచారణకు రాని భగీరథ్.. 15న అన్ని ఆధారాలతో విచారణకు హాజరవుతానంటూ పోలీసులకు ఈ-మెయిల్ ద్వారా లేఖ పంపారు. కానీ శు క్రవారం విచారణకు రాలేదు. మరోవైపు భగీరథ్ కోసం ఐదు బృందాలను రంగంలోకి దింపామని పోలీసులు తెలిపారు. ఢిల్లీ, హైదరాబాద్, కరీంనగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో గాలిస్తున్నామని.. సాంకేతిక ఆధారాలతో పట్టుకునేందుకు టెలికం సంస్థలను, సర్వీస్ ప్రొవైడర్లను సంప్రదించామని వెల్లడించారు..

# తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్..





**మేడ్చల్ నుంచి బైకు మీద షాద్ నగర్ కు వచ్చి దోపిడి..**

**జిహెచ్ ఆర్ కాలనీ చోరీ కేసుకు తెరదించిన పోలీసులు..**

**మన దునియా,మేడ్చల్:మే16**



తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్గా చోరీలకు అలవాటు పడ్డ ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి షాద్ నగర్ లో కూడా చోరీకి పాల్పడి చివరికి ఇక్కడి పోలీసుల చేతికి చిక్కారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను షాద్ నగర్ ఏసీపి లక్ష్మీనారాయణ వివరించారు. పట్టణంలోని జి హెచ్ ఆర్ కాలనీకి చెందిన కుక్కలి రమేష్ ఈనెల 7వ తేదీన తన భార్యకు అనారోగ్యంగా ఉండడంతో ఆసుపత్రిలో చూపించి తన స్వగ్రామమైన వీరన్న పేటకు తీసుకువెళ్లాడు. తిరిగి ఈ నెల 9వ తేదీన ఇంటికి వచ్చి చూస్తేసరికి ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది. ఇంట్లో చిన్న చెవి కమ్మలు రెండు గ్రాములు, చిన్న చెడిపోగులు ఒక గ్రామం, నాలుగు తులాల వెండి కడియాలు, వెండి కాళ్ల పట్టాలు, బంగారు చెవి కమ్మలు, 25 తులాల వెండి పట్టా గొలుసులు మాయం అయ్యాయి. దీనితో బాధితుడు షాద్ నగర్ పోలీసులను ఆశ్రయించాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి, డీసీపీ శిరీషల నేతృత్వంలో ఏసీబీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిఐ సీతారాం, శివారెడ్డి ఒక టీంను ఏర్పాటు చేసి ఈ సంఘటనపై వేగంగా విచారణ మొదలుపెట్టారు.

దొంగలు దొరికారు ఇలా..


సీసీటీవీ ఫుటేజ్ లను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పోలీసులు విచారణ మొదలుపెట్టారు. మేడ్చల్ కు చెందిన రోహిత్ కుమార్, శివం సింగ్, సాగర్ కుమార్ రవి దాస్ లు ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి విచారించగా ఆరోజు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో తాళాలు విరగ్గొట్టి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు స్పష్టం చేశారు. అందులో కొంతమంది అమ్మి రూ. 40000 సొమ్ము చేసుకున్నారు. వారిని పట్టుకున్న పోలీసులు వారి నుంచి 20వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం,రెండు సెల్ ఫోన్లు, ఒక జత వెండి కడియాలు, వెండి పట్టా గొలుసులు, రెండు జతల బంగారు చెవి కమ్మలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణలో సహకరించిన ప్రత్యేక పోలీసు బృందం ప్రభాకర్ గౌడ్, రవీందర్, మోహన్, కరుణాకర్, జావేద్, రాజు, సంతోష్, రఫీ లకు అధికారులు రివార్డులను అందించారు..

## రక్షిత కౌలుదారుల రికార్డులు మాయం

**ఆ రెండు మండలాలలో 1973 - 1974 పహనీలు ఉండవ్**

**స్వార్ధంతో రికార్డులు మాయం చేస్తున్నారు**

**విచారణ జరిపి చర్య తీసుకోండి**



జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు

రెవెన్యూ కార్యాలయంలో రికార్డులకు భద్రత లేకుండా పోతుందని, దీంతో రక్షిత కౌలు దారులుగా ఉన్న రైతులు అన్యాయానికి గురవుతున్నారని, కార్యాలయంలో రికార్డుల మాయం వెనక ఏం జరిగిందో అనే విషయాన్ని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు , షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖలో ఫిర్యాదు చేశాడు. రెవెన్యూ కార్యాలయాలలో ఉండాల్సిన అధికారులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటున్నాయని, 1973 - 1974 సంవత్సరానికి సంబంధించి పహనిలు కొంతమంది స్వార్థంతో మాయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 33 కు సంబంధించిన పహనీలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో లేదని, అదేవిధంగా నందిగామ మండలం లోని సర్వే నెంబర్ 22, 39, 40, 42, 43, 44, 47 కు సంబంధించిన పహనీలు రైతుల వద్ద ఉన్నప్పటికీ రెవెన్యూ కార్యాలయంలో మాయం అయ్యాయని దీంతో రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థంతోనే రికార్డులను మాయం చేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.. ఖూ

## మావోయిస్టు పార్టీలో లొంగిపోయిన సభ్యులకు రూ.55.60 లక్షల రివార్డులు అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు

**మన దునియా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మే16**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి ఇటీవల లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన చేతుల మీదుగా అందజేశారు.ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లలోని 10 మంది సభ్యులకు మొత్తం రూ.55,60,000లను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. మావోయిస్టు పార్టీలో వారు నిర్వహించిన బాధ్యతలు, క్యాడర్ స్థాయిని ఆధారంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ఈ రివార్డులను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.రివార్డులు అందుకున్న వారిలో ఒకరు స్టేట్ కమిటీ మెంబర్, ఒకరు డివిజనల్ కమిటీ మెంబర్, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు దళ సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు లొంగిపోయిన సభ్యుల ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన నగదును విలాసాలకు వినియోగించకుండా, జీవనోపాధికి ఉపయోగపడే విధంగా సక్రమంగా ఖర్చు చేసుకోవాలని సూచించారు.జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న “ఆపరేషన్ చేయూత” కార్యక్రమానికి ఆకర్షితులై మరింత మంది మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.

## పారదర్శక బదిలీలు సిబ్బందిలో విశ్వాసాన్ని పెంచుతాయి: ఎస్పీ రాజేష్ చంద్ర

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



పారదర్శక బదిలీలు సిబ్బందిలో విశ్వాసాన్ని పెంచుతాయని, బాధ్యతాయుత విధులకు ఇదే పునాది అని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీస్? శాఖలో బదిలీల ప్రక్రియకు సరికొత్త నిర్వచనం ఇస్తూ ఎస్పీ శనివారం స్వయంగా బదిలీలు పోస్టింగ్?లలో పాల్గొన్నారు.

**తొమ్మిది మంది కానిస్టేబుళ్లకు పోస్టింగులు..**

కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పదోన్నతిపై కామారెడ్డికి వచ్చిన 9 మంది హెడ్ కానిస్టేబుళ్లకు పూర్తి పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కౌన్సెలింగ్‌లో ఎస్పీ స్వయంగా ప్రతి ఒక్కరితో మాట్లాడారు. వారి ప్రాధాన్యత స్టేషన్లు, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థానం, సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డుతో పాటు పిల్లల విద్యాభ్యాసం గురించి కూడా ఆరా తీశారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమి... భవితరాలకు ఆరోగ్యానిద్దాం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**మన దునియా పెనుకొండ/శ్రీసత్యసాయి:మే16**



మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇళ్లోకి, గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు. మన భావితరాలకు ఆస్తులతో ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ఫ్లెక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలతో మనుషుల ప్రాణాల పోవడంలో ప్లాస్టిక్ తో పాటు అతిగా ఎరువుల వాడకం కూడా కారణమని మంత్రి సవిత తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. జంక్ ఫుడ్ కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలని మంత్రి సవిత సూచించారు. చెత్తను ఎక్కడి పడితే అక్కడ పడేయకుండా, ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలన్నారు. స్వచ్ఛ పెనుకొండ బాధ్యత పట్టణ ప్రజలందరిదీనని స్పష్టంచేశారు. అనంతరం గాంధీ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉంటామని మానవ హారంలో పాల్గొన్నవారితో మంత్రి సవిత ప్రతిజ్ఞ చేయించారు.

నడిచి... రోడ్డుపై చెత్త ఏరివేసి...

నా దేశం - నా బాధ్యత కింద ప్రతి ఒక్కరూ పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు మాటలను మంత్రి తూచ తప్పకుండా పాటించారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నిర్వహించిన స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ వెళ్లి పాల్గొన్నారు. ఎటువంటి వాహన శ్రేణిని వినియోగించకుండా, మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గోనడంపై సర్వత్రా అభినందనలు వ్యక్తమయ్యాయి. అంతకుముందు పట్టణంలోని షాపులు, తోపుడు బండ్ల వద్దకు గుడ్డతో తయారు చేసిన క్యారీ బ్యాగ్ లను అందజేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు కాటన్ వస్త్రాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులివ్వాలని సూచించారు. అనంతరం షాపుల ఎదుట పడివున్న చెత్తను మంత్రి సవిత స్వయంగా తీసి, డస్ట్ బిన్ లో వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు





**మన దునియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా:మే16**

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు ఆపరేషన్ ఆర్ ఐ కాశీరాం ఆధ్వర్యంలో ఈగల్ టీం సిబ్బంది నార్కోటిక్ డాగ్ సహాయంతో భూపాలపల్లి జిల్లాలోని పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాలతో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఎవరైనా వ్యక్తులు, పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు లేదా ఇతర వ్యాపార సంస్థల్లో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలను నిల్వ ఉంచినా లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, ప్రజల భద్రత మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# తిరుమల క్యూలైన్లలో భక్తుల అల్లాటప్పా: ఎండ తీవ్రతకు తోడైన అధికారుల నిర్లక్ష్యం!

**మన దునియా,తిరుమల:మే16**


కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే సామాన్య భక్తులకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు క్యూలైన్లలో ఉక్కపోతతో భక్తులు విలవిలలాడుతున్నారు. వేసవి కాలం రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేయడంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పనిచేయని ఫ్యాన్లు.. ఉక్కిరిబిక్కిరి అవుతున్న భక్తులు**

శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు చాలా చోట్ల మూలపడ్డాయి. పనిచేయని ఈ ఫ్యాన్ల వల్ల లోపల గాలి ఆడక, విపరీతమైన ఉక్కపోతతో భక్తులు ఊపిరాడక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఉక్కపోతను తట్టుకోలేక చిన్నపిల్లలు ఏడుస్తున్న దృశ్యాలు క్యూలైన్లలో గుండెలు పిండేస్తున్నాయి.

**ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. సౌకర్యాలపై లేదా?**

కానుకలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు, దర్శన టికెట్ల ద్వారా టీటీడీకి రోజుకు కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతోంది. ఇంత భారీ స్థాయిలో ఆదాయం వస్తున్నప్పటికీ, క్యూలైన్లలో పాడైపోయిన ఫ్యాన్లను రిపేర్ చేయించాలనే కనీస ఆలోచన అధికారులకు లేకపోవడం గమనార్హం. భక్తులు సమర్పించే కానుకలతో కోట్లు గడిస్తున్న బోర్డు, వారికి కనీస గాలి, వెలుతురు సౌకర్యం కూడా కల్పించలేకపోవడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.



**"అధికారులు ఏసీ రూములు.. సామాన్యులకు ఉక్కపోత కష్టాలు"**

సామాన్య భక్తులు క్యూలైన్లలో చెమటలు కక్కుతూ ఇబ్బందులు పడుతుంటే, టీటీడీ ఉన్నతాధికారులు మాత్రం ఏసీ గదులు, ఏసీ కార్లు, విలాసవంతమైన వసతి గృహాలకే పరిమితమయ్యారనే విమర్శలు భక్తుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. విఐపిల సౌకర్యాలపై చూపే శ్రద్ధలో పదో వంతు కూడా సామాన్య భక్తులపై చూపించడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**తక్షణమే చర్యలు చేపట్టాలి**

వేసవి కాలం ఇంకా ముగియనందున భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా టీటీడీ ఉన్నతాధికారులు ఏసీ గదుల నుంచి బయటకు వచ్చి, క్యూలైన్లలోని క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలి. యుద్ధప్రాతిపదికన పాడైన ఫ్యాన్లను రిపేర్ చేయించడంతో పాటు, భక్తులకు చల్లని తాగునీరు, నిరంతర గాలి వీచేలా అదనపు కూలర్లు ఏర్పాటు చేయాలని సామాన్య భక్తులు డిమాండ్ చేస్తున్నారు

# ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి జగదీష్ గార్ల పెళ్లిరోజు సందర్భంగా మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**మన దునియా, వాజేడు,మే 16**




ఈరోజు బి ర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి జగదీష్ గార్లకు పెళ్లిరోజు సందర్భంగా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందాలతో చిరకాలం సుఖశాంతులతో కొనసాగాలని భగవంతుని ప్రార్థించిన మంగపేట మండల బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి జగదీష్ గార్లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాస్వామ్యం లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు మరియు మంగపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

# ములుగు జిల్లా వాజేడు మండలంలోని చంద్రు పట్ల గ్రామం లో చిరుతల రామాయణం లో రాముని పట్టాభిషేకం నిర్వహించిన కమిటీ సభ్యులు





**మన దునియా, వాజేడు ,మే 16**

ఈరోజు చంద్రుపట్ల గ్రామంలోని చిరుతల రామాయణం అత్యంత వైభవంగా నిర్వహించిన చంద్రుపట్ల గ్రామ కమిటీ సభ్యులు దాదాపుగా వారం రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రలుగా పోషించిన గ్రామ కమిటీ మరియు ఊరి పెద్దలు మన గ్రామంలో ఇంత అత్యంత వైభవంగా చిరుతల రామాయణం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉన్నదని దానిని విజయవంతం చేయడానికి నలుమూలల గ్రామ ప్రజలు రావడం జరిగింది రాముడు లక్ష్మణుడు సీతా ఆంజనేయులు ఇలా రకరకాల పాత్రలు వేసి జనాభాను వేసిన పాత్రలతో మెప్పి ంచి చాలా చక్కగా బాధ్యతను నిర్వహించి దినికి సంబంధించిన పంతులు వారి వారి పాత్రలలో చాలా చక్కగా తీర్చిదిద్దడంతో ఐదు ఆరు రోజులు జరిగిన కార్యక్రమాలలో జనాభా చూసి చాలా సంతోషంగా అభినందించారు ఈ చిరుతల రామాయణం పూర్వకాలంలో ఉన్న ఇటువంటి పాత్రలు వేసి ఇప్పుడున్న టీవీలు సెల్ ఫోన్లు ఈ సమాజంలో పూర్వము రాముడు లక్ష్మణుడు, సీతాదేవి హనుమంతుడు రాక్షస పాత్రలు వేసి వాలి సుగ్రీవులు మరియు వేరువేరు పాత్రలతో పోషించడంతో పాటు వచ్చిన జనాభా చాలా బాగా ఉందని అభినందించడం జరిగింది. దీనిలో భాగంగా చింతగూడెం బుట్టాయిగూడెం సంబంధించిన కొంతమంది యువ వ్యక్తులు వీరికి సపోర్ట్ చేసి ఈ చిరుతల రామాయణం నిర్వహించడం జరిగింది ఈరోజు చివరి రోజు కావడంతో రాముడు లక్ష్మణుడు సీతాదేవి హనుమంతుడు వారు పట్టాభిషేకం నిర్వహించడం జరిగింది కావున ఈరోజుతో మొత్తము ముగించడం జరిగింది

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే । ఆదివారం । 17 । 2026



# ధోనీ వచ్చేస్తున్నాడు.. సన్‌రైజర్స్ మ్యాచ్‌తో ఎంట్రీ?

**ఈ సీజన్‌లో తొలిసారి బరిలోకి దిగనున్న ఎంఎస్ ధోనీ!**

**సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ధోనీ ఆడే అవకాశం ఉందన్న అశ్విన్**

**గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లకు దూరమైన ధోనీ**

**ఎంఎస్ పునరాగమనంపై చెన్నై మేనేజ్‌మెంట్‌ను తప్పుబట్టలేమన్న అశ్విన్**

**ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే చెన్నైకి ఈ మ్యాచ్ గెలవడం అత్యంత కీలకం**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న క్షణం రానే వస్తోందా? గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ ఎట్టకేలకు తన పునరాగమనానికి సిద్ధమవుతున్నాడా?.. ఈ ప్రశ్నలకు అవుననే సంకేతాలు ఇచ్చాడు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ధోనీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ సీజన్ ప్రారంభానికి ముందు ప్రీ-సీజన్ ట్రైనింగ్‌లో పిక్క గాయంతో బాధపడిన 44 ఏళ్ల ధోనీ ఇప్పటివరకు జరిగిన 12 మ్యాచ్‌లకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవలే లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ వస్తాడని భావించినా, చివరి నిమిషంలో ఆయన చెన్నైలోనే ఉండిపోయాడు. ఆ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓటమి పాలవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే, తాజాగా తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. ధోనీ పునరాగమనంపై ఆశలు రేకెత్తించాడు. "ఇప్పటికీ నాణ్యమైన పేస్ హిట్టర్ గురించి మాట్లాడితే అది ధోనీనే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో అతడు ఆడేందుకు మంచి అవకాశం ఉందని నాకనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూద్దాం" అని అశ్విన్ పేర్కొన్నాడు. గడిచిన రెండు, మూడు మ్యాచ్‌ల నుంచే ధోనీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని తాను విన్నట్లు కూడా ఆయన తెలిపాడు. ధోనీ గైర్హాజరీలో జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలను అశ్విన్ తోసిపుచ్చాడు. "గాయాల విషయంలో కెప్టెన్ లేదా కోచ్‌ను నిందించలేం. ఇది పూర్తిగా ఫిజియోథెరపీ, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన విషయం" అని ఆయన వివరించారు. ధోనీ లేని లోటు చెన్నై బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అతడి స్థానంలో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ వ్యవహరిస్తున్నప్పటికీ, డెత్ ఓవర్లలో ఫినిషర్‌గా ధోనీ అనుభవం జట్టుకు ఎంతో అవసరం. లక్నోతో ఓటమితో చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 12 పాయింట్లు, ౦0.027 నెట్ రన్ రేట్‌తో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం చెన్నైకి తప్పనిసరి. ఈ నేపథ్యంలో, చెపాక్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్‌లో 'తలా' ధోనీ అడుగుపెడతాడో లేదో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.




# అలెన్, రఘువంశీ విధ్వంసం.. గుజరాత్ జోరుకు కేకేఆర్ బ్రేక్

**గుజరాత్ టైటాన్స్‌పై 29 పరుగులతో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయం**

**కేకేఆర్ బ్యాటర్లు ఫిన్ అలెన్, రఘువంశీ, కామెరాన్ గ్రీన్ మెరుపులు**

**శుభ్‌మన్ గిల్ 85 పరుగులతో రాణించినా గుజరాత్‌కు తప్పని ఓటమి**


**గుజరాత్ వరుస ఐదు విజయాలకు బ్రేక్ వేసి ప్లేఆఫ్ ఆశలను నిలుపుకున్న కేకేఆర్**

**చెత్త ఫీల్డింగ్ కారణంగానే ఓడిపోయామని అంగీకరించిన గుజరాత్ కెప్టెన్ గిల్**

గుజరాత్ టైటాన్స్ వరుస విజయాలకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బ్రేకులు వేసింది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో 29 పరుగుల తేడాతో గుజరాత్‌పై అద్భుత విజయం సాధించింది. ఈ విజయంతో కేకేఆర్ తమ ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, గుజరాత్ ఐదు మ్యాచ్‌ల అజేయ యాత్రకు తెరపడింది. తొలుత ఫిన్ అలెన్ (93), అంగ్‌క్రిష్ రఘువంశీ (82 నాటౌట్), కామెరాన్ గ్రీన్ (52 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో కేకేఆర్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (85) వీరోచిత పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ గట్టిగానే పోరాడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లతో 85 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. జోస్ బట్లర్ (35 బంతుల్లో 57) కూడా అర్ధ శతకంతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నంత సేపు గుజరాత్ విజయం దిశగా సాగింది. అయితే, కీలక సమయంలో వీరిద్దరినీ పెవిలియన్‌కు పంపి సునీల్ నరైన్ (2/29) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చివర్లో గాయం నుంచి కోలుకొని మళ్ళీ బరిలోకి దిగిన సాయి సుదర్శన్ (28 బంతుల్లో 53 నాటౌట్) పోరాడినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్లకు 218 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్‌కు ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో 93 పరుగులు చేసి గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. గుజరాత్ ఫీల్డర్లు అతనికి రెండుసార్లు లైఫ్ ఇవ్వడం కూడా కేకేఆర్‌కు కలిసొచ్చింది. అలెన్ నిష్క్రమణ తర్వాత, అంగ్‌క్రిష్ రఘువంశీ (44 బంతుల్లో 82 నాటౌట్) తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. కామెరాన్ గ్రీన్ (28 బంతుల్లో 52 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌తో కేకేఆర్ స్కోరును 247 పరుగులకు చేర్చాడు.

ఫీల్డింగే ఓటమికి కారణం: శుభ్‌మన్ గిల్

ఓటమి అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. ఫీల్డింగ్ వైఫల్యాలే తమ ఓటమికి ప్రధాన కారణమని అంగీకరించాడు. "ఈ పిచ్‌పై 200-210 పరుగులు కాపాడదగిన స్కోరే. కానీ మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. మూడు సులువైన క్యాచ్‌లు జారవిడిచిన తర్వాత గెలవడానికి అర్హత లేదు. ఇప్పుడు ఇలాంటి మ్యాచ్ జరగడమే మంచిది. క్వాలిఫయర్స్‌లో ఇలా జరిగివుంటే పరిస్థితి మరోలా ఉండేది" అని గిల్ వ్యాఖ్యానించాడు. కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే తమ బ్యాటర్ల ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. "అలెన్, అంగ్‌క్రిష్, గ్రీన్ అద్భుతంగా ఆడారు. వారి ఇంటెంట్ అమోఘం. నాణ్యమైన బౌలింగ్ ఎటాక్‌పై ఆధిపత్యం చెలాయించడం గొప్ప విషయం" అని అన్నాడు. తన 200వ ఐపీఎల్ మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన సునీల్ నరైన్, కఠోర శ్రమ వల్లే ఇది సాధ్యమైందని తెలిపాడు.



# ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బ్యాటర్ల సిక్సర్ల వర్షం... గుజరాత్ ముందు కొండంత లక్ష్యం

**ఈడెన్ గార్డెన్స్‌లో పరుగుల వరద పారించిన కోల్‌కతా నైట్ రైడర్స్**

**35 బంతుల్లో 10 సిక్సర్లతో 93 పరుగులు చేసిన ఓపెనర్ ఫిన్ అలెన్**

**అజేయ హాఫ్ సెంచరీలతో చెలరేగిన రఘువంశీ, కామెరాన్ గ్రీన్**

**గుజరాత్ టైటాన్స్ ముందు 248 పరుగుల భారీ లక్ష్యం**

**టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న గుజరాత్ నిర్ణయం బెడిసికొట్టింది**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. సొంత మైదానం ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్, నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. దీంతో గుజరాత్ ముందు 248 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఉంచింది. ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. గుజరాత్ బౌలర్లపై ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగి సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 93 పరుగులు చేసి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. కెప్టెన్ అజింక్యా రహానే (14) విఫలమైనప్పటికీ, అలెన్ విధ్వంసం కేకేఆర్ కు బలమైన పునాది వేసింది. వన్ డౌన్ లో వచ్చిన యువ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ, ఆఖర్లో కామెరాన్ గ్రీన్ కూడా అదే జోరును కొనసాగించారు. వీరిద్దరూ అజేయ అర్ధ శతకాలతో మెరిశారు. రఘువంశీ 44 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 82 పరుగులు చేయగా, కామెరాన్ గ్రీన్ 28 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 52 పరుగులు సాధించి అజేయంగా నిలిచారు. వీరిద్దరి దూకుడుతో కోల్‌కతా స్కోరు 240 దాటింది. మరోవైపు, టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్ నిర్ణయం పూర్తిగా బెడిసికొట్టింది. మహమ్మద్ సిరాజ్, సాయి కిశోర్ చెరో వికెట్ పడగొట్టినప్పటికీ, బౌలర్లందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. ముఖ్యంగా స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 4 ఓవర్లలో ఏకంగా 57 పరుగులు ఇవ్వడం గమనార్హం.

# రెండు జట్లకు గెలుపు కావాలి... కేకేఆర్ పై టాస్ గెలిచిన గుజరాత్

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్**

**ఈ మ్యాచ్ గెలిస్తే గుజరాత్ ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం**

**ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమించనున్న కోల్‌కతా**


**కేకేఆర్ జట్టులోకి తిరిగి వచ్చిన వరుణ్ చక్రవర్తి**

**మార్పులు లేకుండా బరిలోకి దిగిన గుజరాత్**

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో (కేకేఆర్) జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ) కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ఎంతో కీలకం. వరుసగా ఐదు విజయాలతో జోరు మీదున్న గుజరాత్ ఈ మ్యాచ్‌లో గెలిస్తే, ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టిన తొలి జట్టుగా నిలుస్తుంది. మరోవైపు, ఈ మ్యాచ్‌లో ఓడితే కేకేఆర్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. టాస్ గెలిచిన అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "నిన్న వర్షం కురవడంతో పిచ్‌పై తేమ ఉంది. అందుకే బౌలింగ్ ఎంచుకున్నాం. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నాం. మా బౌలింగ్ విభాగం అద్భుతంగా రాణిస్తోంది. టోర్నీ గెలవాలంటే బౌలర్లు రాణించడం ముఖ్యం. టాప్-2లో నిలిచేందుకు ప్రయత్నిస్తాం," అని తెలిపాడు. గుజరాత్ టైటాన్స్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ.. గాయం నుంచి కోలుకున్న స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తిరిగి జట్టులోకి వచ్చాడని, వైభవ్ అరోరా స్థానంలో ఆడుతున్నాడని చెప్పాడు. తాము కూడా టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని అన్నాడు. మిగిలిన మూడు మ్యాచ్‌లూ గెలవాల్సి ఉందని పేర్కొన్నాడు.

తుది జట్లు:

గుజరాత్ టైటాన్స్: సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), నిశాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, జాసన్ హోల్డర్, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబాడ, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, మహ్మద్ సిరాజ్. కోల్‌కతా నైట్ రైడర్స్: ఫిన్ అలెన్, అజింక్య రహానే (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ, కామెరాన్ గ్రీన్, రింకు సింగ్, మనీష్ పాండే, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి, కార్తీక్ త్యాగి, సౌరభ్ దూబే.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# విజయ్ చాలా సరదాగా ఉంటారు: మాళవిక మోహనన్

విజయ్ తో కలిసి నటించిన జ్ఞాపకాలను పంచుకున్న మాళవిక

ప్రతి చిన్న విషయంపై విజయ్ దృష్టి పెట్టి నటిస్తారని వెల్లడి

స్టార్ల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానన్న మాళవిక



టాలీవుడ్, కోలీవుడ్‌లలో వరుస క్రేజీ ఆఫర్లు అందుకుంటూ హీరోయిన్ మాళవిక మోహనన్ దూసుకుపోతోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. వారిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'మాస్టర్' సినిమా షూటింగ్ జ్ఞాపకాలను ఆమె ఈ సందర్భంగా పంచుకున్నారు.'మాస్టర్' సినిమా మొదటి రోజు షూటింగ్‌లోనే తనకు చాలా కష్టమైన సీన్ ఎదురైందని, దానివల్ల తన ఫోకస్ మొత్తం డైలాగ్స్‌పైనే పెట్టాల్సి వచ్చిందని మాళవిక తెలిపారు. అయితే, విజయ్ మాత్రం ఎంతటి కష్టమైన సీన్ అయినా సరే.. ఎంతో ప్రశాంతంగా (కూల్‌గా), ప్రతి చిన్న విషయంపై దృష్టి పెడుతూ నటిస్తారని ఆమె కొనియాడారు. సెట్స్‌లో ఆయన అందరితో చాలా సరదాగా ఉంటారని చెప్పారు. మోహన్ లాల్, రజనీకాంత్, విజయ్ వంటి సీనియర్ మోస్ట్ సూపర్ స్టార్ల నుంచి ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నానని మాళవిక వెల్లడించారు. ముఖ్యంగా వారి టైమ్ మేనేజ్‌మెంట్, క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ఉదయం 7 గంటలకు షూటింగ్ అని చెబితే.. వారు ఉదయమే 6.55 కల్లా సెట్స్‌లో హాజరవుతారని స్పష్టం చేశారు. అంతటి పెద్ద స్టార్స్ సమయపాలన పాటించడం వల్లే ఇండస్ట్రీలో నిర్మాతలకు భారీగా డబ్బు వృథా కాకుండా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తమిళ దర్శకుడు వేధించాడు.. నాపై కేసు పెట్టారు: లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు

తమిళ దర్శకుడి వేధింపుల వల్ల సినిమా వదులుకున్నానని వెల్లడి

బ్లాక్‌బస్టర్ 'గీత గోవిందం' అవకాశం మొదట తనకే వచ్చిందని వెల్లడి

వరుణ్ తేజ్ కళ్లను చూసి తొలిసారి ప్రేమలో పడ్డానని వ్యాఖ్య

తనపై కేసు పెట్టి, మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని ఆవేదన

కొణిదెల వారి కోడలిగా, వరుణ్ భార్యగా అదృష్టవంతురాలినని వ్యాఖ్య

ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు.కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు.ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.






# నేటి యువతకు లవ్, రిలేషన్ అంటే ఏమిటో తెలియదు: తమన్నా

ప్రేమ అనేది ఒక్కసారి మాత్రమే పుట్టేది కాదన్న తమన్నా

ఒక వ్యక్తిని పూర్తిగా ప్రేమిస్తే వారిక పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వ్యాఖ్య

మన భావాలను బలవంతంగా ప్రేమించిన వారిపై రుద్దకూడదన్న తమన్నా

హీరోయిన్ తమన్నా భాటియా నేటితరం యువతకు ప్రేమ, బంధాల (రిలేషన్స్) పై సరికొత్త లెక్చర్లు ఇస్తూ వార్తల్లో నిలిచారు. ముఖ్యంగా నటుడు విజయ్ వర్మతో బ్రేకప్ అయినప్పటి నుంచి ఆమె సమయం దొరికినప్పుడల్లా ప్రేమకు సంబంధించిన తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అసలు వీరిద్దరి బంధం పెళ్లి వరకు వెళుతుందని అందరూ అనుకుంటే, ఎందుకు సడన్‌గా విడిపోయింది, తమన్నాను విజయ్ వర్మ ఏమైనా అనుమానించారా లేదా మరేదైనా కారణం ఉందా అనే విషయాలను ఇప్పటివరకు ఈ జంట అధికారికంగా బయటపెట్టనప్పటికీ, తాజాగా తమన్నా చేసిన వ్యాఖ్యలు వారి బ్రేకప్ కారణాలపై పలు అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయి. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ అనేది ఒక్కసారి మాత్రమే కాదు, పలుమార్లు పుట్టవచ్చని మరియు అదే నిజమైన ప్రేమ అని వ్యాఖ్యానించారు. నేటితరం యువతకు లవ్, రిలేషన్ అంటే సరిగ్గా తెలియక గందరగోళానికి గురవుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తిని నిజంగా ప్రేమించాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, మన భావాలను వారిపై బలవంతంగా రుద్దడం ద్వారా ప్రేమను నిరూపించుకోలేమని స్పష్టం చేశారు. ప్రేమ అనేది కేవలం ఒకే ఒకసారి కలిగే అనుభవం కాదని, అది జీవితంలో అనేకసార్లు జరగాల్సిన ప్రేరణ అని పేర్కొంటూ, ఇది బహిరంగంగా హావభావాల ద్వారా వ్యక్తపరిచేది కాదని, అంతర్లీనంగా పుట్టే ఒక భావోద్వేగమని తమన్నా వివరించారు. ఆమె చెబుతున్న ఈ మాటలను బట్టి చూస్తే, ప్రేమ విషయంలో ఆమె వ్యక్తిగత స్వేచ్ఛకు ఎంతగా ప్రాధాన్యత ఇస్తుందో అర్థమవుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com